# ఇండియన్ జాగ్రఫీ

## భారతదేశం – పరిశ్రమలు

**1.** కిందివాటిలో జౌళి పరిశ్రమలకు సంబంధించినవి ఏవి?

1) నూలు – వస్త్ర పరిశ్రమ　2) జనపనార పరిశ్రమ

3) పట్టు, ఉన్ని వస్త్ర పరిశ్రమలు　4) అన్నీ

**2.** దేశంలో మొదటి నూలు – వస్త్ర పరిశ్రమను 1818లో ఎక్కడ ప్రారంభించారు?

1) రిష్రా　2) ఫోర్ట్‌గ్లాస్టర్　3) ముంబయి　4) పుణె

**3.** దేశంలో అధునాతన నూలు – వస్త్ర పరిశ్రమను 'ముంబయి' సమీపంలో ఎప్పుడు ప్రారంభమైంది?

1) 1855　2) 1854　3) 1857　4) 1856

**4.** దేశంలో అత్యధిక సంఖ్యలో నూలు మిల్లులు ఏ రాష్ట్రంలో విస్తరించి ఉన్నాయి?

1) తమిళనాడు　2) మహారాష్ట్ర　3) గుజరాత్　4) పంజాబ్

**5.** నూలు – వస్త్రాల ఉత్పత్తిలో ప్రథమ స్థానంలో ఉన్న రాష్ట్రం ఏది?

1) మహారాష్ట్ర　2) ఆంధ్రప్రదేశ్　3) తమిళనాడు　4) రాజస్థాన్

**6.** దేశంలో అత్యధిక సంఖ్యలో శ్రామికులకు ఉపాధి కల్పిస్తున్న పరిశ్రమ ఏది?

1) ఇనుము – ఉక్కు　2) సిమెంటు　3) నూలు – వస్త్ర　4) జనపనార

**7.** 'కాటన్ పోలీస్ ఆఫ్ ఇండియా' అని ఏ నగరాన్ని పేర్కొంటారు?

1) కోయంబత్తూరు　2) అహ్మదాబాద్　3) ముంబయి　4) సూరత్

**8.** 'సౌత్ ఇండియన్ మాంచెస్టర్' అని ఏ నగరాన్ని పిలుస్తారు?

1) బెంగళూరు　2) చెన్నై　3) గుంటూరు　4) కోయంబత్తూరు

**9.** దేశంలో ముంబయి నగరం తర్వాత నూలు – వస్త్ర పరిశ్రమకి ప్రసిద్ధి చెందిన నగరం ఏది?

1) సూరత్　2) అలహాబాద్　3) భోపాల్　4) అహ్మదాబాద్

**10.** దేశంలో మొదటి 'జనపనార పరిశ్రమ' 1855లో ఎక్కడ ప్రారంభమైంది?

1) రిష్రా　2) సాక్చీ　3) ఫోర్ట్‌గ్లాస్టర్　4) కుల్టీ

**11.** ప్రపంచంలో జనపనార ఉత్పత్తిలో ప్రథమ స్థానంలో ఉన్న దేశం ఏది?

1) బంగ్లాదేశ్　2) భారతదేశం　3) అమెరికా　4) చైనా

**12.** దేశంలో అత్యధిక సంఖ్యలో జనపనార మిల్లులు విస్తరించి ఉన్న రాష్ట్రం ఏది?

1) అస్సోం　2) పశ్చిమ్ బంగ　3) బిహార్　4) ఒడిశా

**13.** హుగ్లీ నదీ పరీవాహక ప్రాంతం ఏ పరిశ్రమకి ప్రసిద్ధి?

1) నూలు – వస్త్ర　2) ఇనుము – ఉక్కు

3) జపనార　4) ఉన్ని పరిశ్రమ

**14.** 'గోల్డెన్ ఫైబర్ ఆఫ్ ఇండియా' అని దేన్ని పిలుస్తారు?

1) జనపనార　2) ఉన్ని వస్త్రాలు　3) పట్టు　4) నూలు – వస్త్ర

**15.** దేశంలో మొదటి ఉన్ని – వస్త్ర పరిశ్రమని ఎక్కడ ప్రారంభించారు?

1) కోల్‌కతా 2) పట్నా 3) కాన్పూర్ 4) అమృత్‌సర్

**16.** ఉన్ని వస్త్రాల ఉత్పత్తిలో ప్రథమ స్థానంలో ఉన్న రాష్ట్రం ఏది?

1) పంజాబ్ 2) ఉత్తర్‌ప్రదేశ్ 3) జమ్మూ – కశ్మీర్ 4) రాజస్థాన్

**17.** పంజాబ్‌లో ఉన్ని వస్త్రాల ఉత్పత్తికి ప్రసిద్ధి చెందిన ప్రాంతాలు ఏవి?

1) గురుదాస్‌పూర్ 2) లుథియానా 3) అమృత్‌సర్ 4) అన్నీ

**18.** దేశంలో మొదటి అధునాతన – వస్త్ర పరిశ్రమని 1932లో ఎక్కడ ప్రారంభించారు?

1) కాన్పూర్ 2) అలహాబాద్ 3) పట్నా 4) హౌరా

**19.** పట్టు – వస్త్రాల ఉత్పత్తిలో భారతదేశ స్థానం ఎంత?

1) 1వ 2) 2వ 3) 3వ 4) 4వ

**20.** దేశంలో పట్టు – వస్త్రాల ఉత్పత్తిలో ప్రథమ స్థానంలో ఉన్న రాష్ట్రం ఏది?

1) బిహార్ 2) చత్తీస్‌గఢ్ 3) కర్ణాటక 4) తమిళనాడు

**21.** పాలిమరైజేషన్ ప్రక్రియ ద్వారా తయారు చేసే సింథటిక్ వస్త్రాల ఉత్పత్తిలో ప్రథమ స్థానంలో ఉన్న రాష్ట్రం ఏది?

1) మహారాష్ట్ర 2) గుజరాత్ 3) తమిళనాడు 4) పశ్చిమ్ బంగ

**22.** కిందివాటిలో దేశంలో ఉత్పత్తి అవుతున్న పట్టు రకాలు ఏవి?

1) మల్బరి 2) టస్సర్ 3) ముగ, ఎరి 4) అన్నీ

**23.** జౌళి పరిశ్రమ తర్వాత దేశంలో అతిపెద్ద వ్యవసాయాధార పరిశ్రమ ఏది?

1) పేపరు పరిశ్రమ 2) రబ్బరు పరిశ్రమ

3) పంచదార పరిశ్రమ 4) తోళ్ల పరిశ్రమ

**24.** దేశంలో మొదటి పంచదార పరిశ్రమని ఏ రాష్ట్రంలో ఏర్పాటు చేశారు?

1) ఉత్తర్ ప్రదేశ్ 2) తమిళనాడు 3) బిహార్ 4) పశ్చిమ్ బంగ

**25.** ప్రస్తుతం దేశంలో అత్యధికంగా పంచదార పరిశ్రమలు విస్తరించి ఉన్న రాష్ట్రం ఏది?

1) ఉత్తర్ ప్రదేశ్ 2) బిహార్ 3) ఆంధ్రప్రదేశ్ 4) మధ్యప్రదేశ్

**26.** కింది ఏ వ్యవసాయాధార పరిశ్రమను ముడిసరుకు కోసం పంట భూములకు దగ్గరలో నెలకొల్పాలి?

1) నూలు – వస్త్ర పరిశ్రమ 2) జనపనార పరిశ్రమ

3) పట్టు పరిశ్రమ 4) పంచదార పరిశ్రమ

**27.** దేశంలో సహకార రంగంలో అత్యధికంగా పంచదార కర్మాగారాలను ఏ రాష్ట్రంలో ఏర్పాటు చేశారు?

1) మహారాష్ట్ర 2) పశ్చిమ్ బంగ 3) ఉత్తర్ ప్రదేశ్ 4) బిహార్

**28.** అంతరిక్ష వాహనాలకు ఉపయోగపడే ఇంధనాన్ని ఏ పంచదార పరిశ్రమలో తయారు చేస్తున్నారు?

1) బోధన్‌లోని నిజాం పంచదార కర్మాగారం 2) సామర్లకోటలోని సర్వరాయ షుగర్స్

3) తణుకులోని ఆంధ్రా షుగర్స్ 4) ఏదీకాదు

**29.** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొదటి పంచదార కర్మాగారాన్ని ఏటికొప్పాక దగ్గర ఎప్పుడు ఏర్పాటు చేశారు?

1) 1951 2) 1933 3) 1921 4) 1943

**30.** దేశంలో మొదటి కాగితపు పరిశ్రమను 1832లో ఎక్కడ ఏర్పాటు చేశారు?

1) రిష్రా 2) షేరంపూర్ 3) సాక్సీ 4) సింద్రి

**31.** దేశంలో మొదటి అధునాతన కాగితపు పరిశ్రమను 1870లో ఎక్కడ ఏర్పాటు చేశారు?

1) నేపానగర్ – మధ్యప్రదేశ్ 2) హోషంగాబాద్ – మధ్యప్రదేశ్

3) సిర్‌పూర్ కాగజ్‌నగర్ – ఆదిలాబాద్ 4) బాలీగంజ్ – పశ్చిమ్ బంగ

**32.** దేశంలో కాగితపు పరిశ్రమను ప్రవేశ పెట్టినవారు ఎవరు?

1) ముస్లింలు 2) బ్రిటీష్ వారు 3) పోర్చుగీసు వారు 4) డచ్ వారు

**33.** దేశంలో అత్యధిక సంఖ్యలో పేపరు మిల్లులు ఉన్న రాష్ట్రం ఏది?

1) ఉత్తర్ ప్రదేశ్ 2) చత్తీస్‌గఢ్ 3) మధ్యప్రదేశ్ 4) పశ్చిమ్ బంగ

**34.** కింది ఏ ప్రాంతంలో 'నేషనల్ న్యూస్ ప్రింట్' కర్మాగారం ఉంది?

1) హోషంగాబాద్ 2) నేపా నగర్ 3) భద్రాచలం 4) బాలీగంజ్

**35.** దేశంలో పేపరు పరిశ్రమను ఎప్పుడు ప్రభుత్వ అజమాయిషీ నుంచి తొలగించి వంద శాతం విదేశీ పెట్టుబడులకు అనుమతించారు?

1) 1991 2) 1995 3) 1997 4) 2001

**36.** దేశంలో కాగితం ఉత్పత్తిలో ప్రథమ స్థానంలో ఉన్న రాష్ట్రం ఏది?

1) మధ్యప్రదేశ్ 2) ఆంధ్రప్రదేశ్ 3) తమిళనాడు 4) మహారాష్ట్ర

**37.** దేశంలో మొదటిసారిగా సహజ రబ్బరును 1904లో ఏ రాష్ట్రంలో తయారు చేశారు?

1) కేరళ 2) తమిళనాడు 3) కర్ణాటక 4) మహారాష్ట్ర

**38.** దేశంలో మొదటి సింథటిక్ రబ్బరు కర్మాగారాన్ని 1955లో ఎక్కడ ఏర్పాటు చేశారు?

1) కర్ణాటకలోని బరేలి 2) పశ్చిమ్ బంగలోని రాణిగంజ్

3) ఒడిశాలోని మయూర్‌భంజ్ 4) కేరళలోని తిరువనంతపురం

**39.** దేశంలో రబ్బరు ఉత్పత్తిలో ప్రథమ స్థానంలో ఉన్న రాష్ట్రం ఏది?

1) తమిళనాడు 2) కేరళ 3) కర్ణాటక 4) ఉత్తర్ ప్రదేశ్

**40.** దేశంలో మొదటి అగ్గిపుల్లల పరిశ్రమను 1921లో ఎక్కడ ఏర్పాటు చేశారు?

1) శివకాశి 2) త్రిశూర్ 3) అహ్మదాబాద్ 4) కోవిల్‌పట్టీ

**41.** అగ్గిపుల్లల ఉత్పత్తిలో ప్రథమ స్థానంలో ఉన్న రాష్ట్రం ఏది?

1) తమిళనాడు 2) ఉత్తర్ ప్రదేశ్ 3) కర్ణాటక 4) పశ్చిమ్ బంగ

**42.** లక్క పరిశ్రమకి ప్రసిద్ధి చెందిన రాష్ట్రం ఏది?

1) మహారాష్ట్ర 2) మధ్యప్రదేశ్ 3) కేరళ 4) ఝార్ఖండ్

**43.** కేన్ పరిశ్రమకి ప్రసిద్ధిగాంచిన రాష్ట్రం ఏది?

1) చత్తీస్‌గఢ్ 2) కేరళ 3) మధ్యప్రదేశ్ 4) మహారాష్ట్ర

**44.** టెండు ఆకులు లేదా తునికాకు ఏ పరిశ్రమకి ముడి సరుకుగా ఉపయోగపడుతుంది?

1) సిగరెట్ 2) చుట్టల తయారీ 3) బీడీ పరిశ్రమ 4) అన్నీ

**45.** ప్రపంచంలో లక్క ఉత్పత్తిలో ప్రథమ స్థానంలో ఉన్న దేశం ఏది?

1) చైనా 2) బంగ్లాదేశ్ 3) మయన్మార్ 4) భారతదేశం

**46.** 'ఖైర్' అనే చెట్టు నుంచి దేన్ని ఉత్పత్తి చేస్తారు?

1) లక్క 2) సింథటిక్ రబ్బరు 3) రెజిన్ 4) కేన్

**47.** దేశంలో మొదటి తోలు పరిశ్రమను ఎక్కడ ఏర్పాటు చేశారు?

1) మద్రాసు 2) ఆగ్రా 3) కాన్పూర్ 4) అలహాబాద్

**48.** ప్రపంచంలో తోలు ఉత్పత్తుల్లో ప్రథమ స్థానంలో ఉన్న దేశం ఏది?

1) భారతదేశం 2) అమెరికా 3) బంగ్లాదేశ్ 4) పాకిస్థాన్

**49.** కర్ణాటకలోని "బెళగొల" ప్రాంతంలో ఉన్న పేపరు కర్మాగారం కిందివాటిలో దేన్ని ముడి సరకుగా వినియోగించుకుంటుంది?

1) వెదరు 2) సబాయ్ గడ్డి 3) బగస్సీ 4) అన్నీ

**50.** కిందివాటిలో తోలు పరిశ్రమకి చెందిన ప్రధాన కేంద్రాలు ఏవి?

1) కాన్పూర్, ఆగ్రా 2) కోల్‌కతా, షోలాపూర్ 3) చెన్నై, జయపుర 4) అన్నీ

**51.** దేశంలో పంచదార కర్మాగారాలు ఎదుర్కొంటున్న సమస్యలను అధ్యయనం చేయడానికి ఏర్పాటు చేసిన కమిటీ ఏది?

1) రాజలింగం 2) మహాజన్ 3) సావర్కర్ 4) కె.సి. నియోగి

**జవాబులు**

1-4; 2-2; 3-2; 4-1; 5-1; 6-3; 7-3; 8-4; 9-4; 10-1; 11-2; 12-2; 13-3; 14-1; 15-3; 16-1; 17-4; 18-4; 19-2; 20-3; 21-1; 22-4; 23-3; 24-3; 25-1; 26-4; 27-1; 28-3; 29-2; 30-2; 31-4; 32-1; 33-1; 34-2; 35-3; 36-4; 37-1; 38-1; 39-2; 40-3; 41-1; 42-4; 43-2; 44-3; 45-4; 46-3; 47-3; 48-1 49-1; 50-4; 51-3.

**రచయిత: ఎస్.వి. నారాయణ**

www.eenadupratibha.net